క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఓజిలి: గుర్రంకొండ, మొండిటకట్టరాజుపాళెం వడ్డిపాళెం గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు బుధవారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

ఎమ్మెల్యే ఆనం..

వెంకటగిరి: ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి గురువారం వెంకటగిరిలో పర్యటించనున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని పేర్కొన్నాయి.

వైఎస్సార్ బీమా అందజేత



కోటమ్మకు నగదు అందజేస్తున్న సర్పంచ్ శ్రీలక్ష్మి

ఓజిలి: కురుగొండ గ్రామంలోని ఎస్టీ కాలనీలోని కుడుముల కోటమ్మకు వైఎస్సార్ బీమా రూ.10 వేలను సర్పంచ్ శ్రీదేవి బుధవారం అందజేశారు. కాలనీకి చెందిన కుడుముల శివయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వైఎస్సార్ బీమా ద్వారా మిగిలిన రూ.90 వేలు బ్యాంకు ఖాతాలో జమవుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

రాపూరు: రాపూరు మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీఓ అమోస్‌బాబు పేర్కొన్నారు. గురువారం జరగ వలసిన సర్వసభ్య సమావేశం వాయిదా వేశామని, తిరిగి సమావేశం జరిగే తేదీని తెలియజేస్తామని ఆయన వివరించారు.

నేడు కొత్త పింఛన్ల పంపిణీ

పెళ్లకూరు: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతులమీదుగా గురువారం145 కొత్త పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు బుధవారం ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పెన్షనర్లు హాజరు కావాలని కోరారు.

గెలిపిస్తే రుణం తీర్చుకుంటా



కొక్కుపాడు సచివాలయంలో ఓట్లు అభ్యర్థిస్తున్న పేర్నాటి

కోట: ఎమ్మెల్సీగా గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని వైఎస్సార్‌సీపీ తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. బుధవారం పాఠశాలల్లో ఉపాధ్యాయులను, సచివాలయాల్లో సిబ్బందిని కలిసి తనకు మద్దతు తెలపాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శేషయ్య పాల్గొన్నారు.

ఫ్లెక్సీ తొలగించండి

నాయుడుపేట: నాయుడుపేట పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ అంబేడ్కర్ విగ్రహంపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవమానించడం శోచనీయమని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాతకు ఇవ్వాల్సిన గౌరవాన్ని పక్కన బెట్టి అంబేడ్కర్ విగ్రహం పైభాగంలో విద్యుత్ పోల్‌కు టీడీపీ నాయకులు ఫ్లెక్సీలను కట్టడం దారుణంగా ఉందని విమర్శించారు. టీడీపీ నాయకులు దళితులపై చూపే వివక్షను నాయుడుపేట నడిబొడ్డులో చూపడం దారుణమని ఇందుకు మూ ల్యం చెల్లించుకుంటారని చెప్పారు. బాధ్యులైన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బాలికలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

ఓజిలి: ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలలో పట్టణంలోని పంజాబ్‌హ్యాండ్‌లూమ్ సహకారంతో 70 మంది బాలికలకు కొత్త దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నేత కొండూరు వెంకటసుబ్బరాజు విద్యార్థులకు అందజేశారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మల్లికార్జున, మోహన్‌దాసు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

వెంకటగిరిరూరల్ (బాలాయపల్లి): ప్రజాసమస్యలపై సచివాలయాలకు వచ్చే లబ్ధిదారుల పట్ల సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టిసారించాలని తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ పేర్కొన్నారు. కాట్రగుంట సచివాలయాన్ని బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ వినీల్ పాల్గొన్నారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత

చిట్టమూరు: కొత్తగుంట గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారురాలు గోనుపల్లి వెంకటరణమ్మ తిరుపతి రుయా వైద్యశాలలో చికిత్స పొందుతోంది. అయితే ఆమెకు పింఛన్ అందించేందుకు వలంటీర్ బందిలి పోలమ్మ బుధవారం తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేసింది.

జగనన్నే సీఎంగా ఉండాలి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో పేద ప్రజలు ఉన్నతంగా ఎదగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా జగనన్నే సీఎంగానే ఉండాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలను అధికారుల ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేయలేని పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత జగనన్నకే దుక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బాబు మోసం చేశారన్నారు. డీవీ సత్రం మండలంలో కొత్తగా 170 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన ఫించన్‌దారులకు పింఛన్ అందించారు. అదే విధంగా డీవీ సత్రానికి ప్రతినెలా అందే రూ.1,38,72,000 కోట్ల చెక్కును కిలివేటి అందజేశారు. ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి, నేతలు మునస్వామి నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటరమణయ్య, ప్రసాద్‌రెడ్డి, మురళీరెడ్డి, మౌళ, రాజగోపాల్, పురుషోత్తం పాల్గొన్నారు.



వైఎస్సార్ పింఛన్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

సూళ్లూరుపేట: మూడున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మీకందరికీ మంచి జరిగిందనిపిస్తే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మన్నారుపోలూరు సచివాలయం పరిధిలో 12వ వార్డు పరిధిలోని గిరిజనకాలనీ, న్యూకాలనీల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సంజీవయ్యకు కౌన్సిలర్లు తుపాకుల సుశీల, బందిల మహేశ్వర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్లుండి కబోదుల్లా వున్న టీడీపీ నాయకులకు తాము చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదని కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మీరు 14ఏళ్లలో చేయలేని అభివృద్ధిని, సంక్షేమాన్ని మూడున్నరేళ్లలో చేసి చూపించామని అన్నారు. అందుకే 2024లో కూడా గెలుపు మాదే అన్నారు. అనంతరం గిరిజనకాలనీలోని మహిళలు ఎమ్మెల్యే కిలివేటి ముందు గొబ్బిళ్ల తట్టి సందడి చేశారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కమిషనర్ నరేంద్రకుమార్, పట్టణపార్టీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు గునపాటి మునస్వామి, పేర్నాటి లక్ష్మీదేవి, ఉమ్మిటి రమ్య, పూసలసంఘం కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, గోగుల తిరుపాల్, కో-ఆప్షన్ సభ్యుడు కాళహస్తి బాబూరావు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

మాట తప్పని నేత జగన్‌మోహన్‌రెడ్డి



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

- గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల పక్షపాతని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట తప్పని నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అవ్వ, తాతలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రతి ఏడాది పింఛన్ మొత్తాన్ని పెంచుతున్నట్లు తెలిపారు.మోసపూరిత హామీలతో చంద్రబాబు ప్రజల్ని వంచించారన్నారు. కోటలో 224 మందికి కొత్త పింఛన్లను అందించామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మొబీన్, రాజేశ్వరి, ఎస్‌డీసీసీబీ డైరెక్టర్ రమణయ్య, గురుస్వామి, రఘురామయ్య, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవాని పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పింఛన్ల పంపిణీ

చిట్టమూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా పింఛన్లు అందజేస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో ముఖ్యులుగా పాల్గొని నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. చంద్రబాబు వస్తే వైఎస్సార్‌సీపీ పథకాలను నిలిపి వేస్తాడన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు వంకా రమణయ్య, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, మేరిగల మధుయాదవ్, పెళ్లూరు సురేంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, విజయులు రెడ్డి, సంకర కృష్ణయాదవ్, చెంచయ్య, సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవ్వ తాతలకు అండగా జగనన్న

వాకాడు: రాష్ట్రంలోని అన్ని వర్గాలు అవ్వ,తాతలు, వితంతువులు, దివ్యాంగులుకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక వైఎసార్ క్రాంతి పథకం కార్యాలయంలో కొత్త పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన 186 పింఛన్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ వాకాటి నాగభూషణమ్మ, సొసైటీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, నేతలు భాస్కర్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్, సర్పంచి నాగరాజు పాల్గొన్నారు.

గడప గడపలో అపూర్వస్వాగతం

చిట్టమూరు: చిట్టమూరు మండల ప్రజలు గడప గడపలో అపూర్వ స్వాగతం పలికారని ఎమ్మెల్యే వరప్రాద్‌రావు పేర్కొన్నారు. బుధవారం యాకసిరి సచివాలయం పరిధిలోని గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో 15 గ్రామ సచివాలయ పరిధిలోని 23 పంచాయతీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మరలా జగన్‌మోహన్ రెడ్డిని సీఎంను చేసుకుంటామని ప్రజలే చెబుతున్నారన్నారు. నేతలు గెంజి సుబ్రమణ్యప్రసాద్, వంకా రమణయ్య, మధు యాదవ్, సుకుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ సుబ్బులమ్మ, చెంచయ్య, గజేంద్రరెడ్డి, నాగముంతల సుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు పకీరయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్ ఆదేశాలే శిరోధార్యం



మాట్లాడుతున్న సాయికృష్ణ యాచేంద్ర, పక్కన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలే తమకు శిరోధార్యమని ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. స్థానిక రాజాప్యాలెస్‌లో బుధవారం తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీకి క్రమశిక్షణతో పని చేయడమే లక్ష్యమని, స్వార్థం, ఫలాపేక్ష లేకుండా పార్టీ నిర్ణయాలను ఆజ్ఞగా భావించి ఆచరించడమే ధర్మంగా భావిస్తామన్నారు. ముప్పై ఏళ్ల టీడీపీలో పనిచేసి వైఎస్సార్‌సీపీలో చేరామని, ఇకపై ఇతర పార్టీలవైపు చూడాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. దీనిపై ఎటువంటి అపోహలు వద్దన్నారు. వైఎస్సార్‌సీపీ బలోపేతం చేసేందుకు తమ వంతుగా శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి వెంకటగిరి నియోజకవర్గంపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి ఢిల్లీబాబు, చెలికం శంకరరెడ్డి, నేతలు సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ ఏంఏ నారాయణ, కృష్ణమూర్తి, రమేష్‌బాబు, ఏ వెంకటేశ్వర్లు యాదవ్, కడప బ్రహ్మయ్య, పి ప్రసాద్‌రెడ్డి, పి రామరావు, సంపూర్ణ, రమేష్‌రెడ్డి, ఆవులగిరి పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

వాకాడు: స్థానిక ఎస్‌ఏఎల్‌సీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పాఠశాల భవన నిర్మాణాలను బుధవారం డీఈ కేవీ రవీంద్రకుమార్ పరిశీలించారు. ఏఈ వీవీ దయాల్, హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ


దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉప భవిత కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంధ విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ మస్తానయ్య చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు వాసవి, కరుణాకర్, రమణయ్య, భారతి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు

గూడూరు: నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయించినా, వినియోగించినా చర్యలు తప్పవని గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ హెచ్చరించారు. పట్టణంలోని ఆస్పత్రిరోడ్డులో ఉన్న దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఓ దుకాణంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తుండడాన్ని గుర్తించి సీజ్ చేశారు.

సేవలు విస్తృత పరచాలి

నాయుడుపేట: వ్యవసాయ మార్కెటింగ్ సేవలు విస్తృత పరిచేలా ముందుకు సాగాలని నూతనంగా ఎంపికైన నాయుడుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డికి సూచించారు. నాయుడుపేటలోని ఆయన నివాసంలో బుధవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను శాలువాతో సత్కరించిన తంబిరెడ్డికి పూలమాలతో తిరిగి ఎమ్మెల్యే సత్కరించారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల్లో సేవలు పెంపుదల చేసి రైతులకు సత్వర సేవలు అందించేలా చూడాలన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నేతలు సత్కరించారు. మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డిని ఎమ్మెల్యే కిలివేటి, తంబిరెడ్డి జనార్ధన రెడ్డి నెల్లూరులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 10న ప్రమాణస్వీకారం చేయ నున్నట్లు తెలిపారు. ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్, ఓట్టూరు కిషోర్‌యాదవ్, పొట్లపూడి రాజేష్, బైనా మల్లిఖార్జున్‌రెడ్డి, కటకం జయరామయ్య, ఆబోతుల బాబు, పేర్నాటి రాహుల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మంత్రి కాకాణిని కలిసిన కిలివేటి, జనార్దన్ రెడ్డి

హుండీ ఆదాయం రూ..59.10 లక్షలు


సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ హుండీ ఆదాయం రూ.59.10 లక్షలు లభించిందని ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గూడూరు దేవదాయ ఇన్‌స్పెక్టర్ ఎస్ శ్రీలత పర్యవేక్షణలో 3 నెలలా 23 రోజులకు బుధవారం హుండీలను లెక్కించారు. లెక్కింపులో రూ.59,10,449 నగదు, 109 గ్రాముల బంగారం, 216 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ వచ్చిందని తెలిపారు. రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు నాయుడుకుప్పం నాగమణి, చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర అమరావతి పాల్గొన్నారు.



హుండీల లెక్కింపును పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

ఆక్వా జోన్‌లో చేరండి

చిల్లకూరు: ఆక్వా సాగు చేసే రైతులు తమ గుంతలను ఆక్వా జోన్ కింద నమోదు చేసుకోవాలని తిరుపతి జిల్లా మత్స్యశాఖాధికారి చాంద్‌బాషా కోరారు. ఏరూరు గ్రామ సచివాలయం, తిప్పగుంటపాళెం గ్రామాల్లో ఆక్వా సాగుదారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగుదారులు జోన్లో చేరాలని పిలుపునిచ్చారు. జోన్‌లో సభ్యులుగా చేరితే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందుతాయని తెలిపారు. చిల్లకూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చేవూరు నాగరాజు, ఏరూరు సర్పంచ్ కామాక్షి, పంచాయితీ కార్యదర్శి చైతన్య, మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ రఘుబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ

సమన్వయంతో వైఎస్సార్‌సీపీ బలోపేతం



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్న నేతలు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషిచేయాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వెంకటగిరిలో తన నివాసంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తొలుత ఆయనకు స్థానిక బంగారుపేట క్రాస్‌రోడ్డు వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులు బాణసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. స్థానిక రాజాకుటుంబీకుడు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్రను రాజాప్యాలెస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటగిరిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు మరింత విస్తృతంగా ప్రజలకు వివరించి సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా సమన్వయంతో పనిచేస్తానన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రామ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, బాలకృష్ణ, సీహెచ్ శంకరరెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ వహీదాయస్మిని, పులి ప్రసాద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పి దశరథరామిరెడ్డి, నాగయ్య, ఎన్ వేణునాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, కె సతీష్‌కుమార్, ఏ మల్లీశ్వరి, ఎం లక్ష్మీనారాయణరెడ్డి, పి పరంధామయ్య, ముప్పాళ్ల సుబ్రమణ్యం, తోట గణేష్‌రెడ్డి, వలికల కృష్ణయ్య, నాగభూషణం, కాంతారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూ పంపిణీ చేస్తాం



కలువాయిలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

రాపూరు: భూమిలేని నిరుపేదలందరికీ ప్రభుత్వం భూ పంపిణీ చేస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయిలో భూసర్వే జరుగుతోందని సర్వే పూర్తి అయిన తరువాత మిగులు భూములను పేదలందరికీ పంపిణీ చేస్తుందన్నారు. మండలంలో భూసర్వే పూర్తి అయితే భూమిలేని నిరుపేదలను గుర్తించి వారికి భూములు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రమంతా భూసర్వే చేయిస్తున్నారని అవి పూర్తి అయితే మిగులు భూముల పంపిణీ ఉంటుందన్నారని చెప్పారు. మండలంలో కొత్తగా 210 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కొత్త లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పెంచలకోన ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చెన్ను భాస్కర్‌రెడ్డి, నేతలు వెంకటరమణారెడ్డి, వైఎస్సార్ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయీద్, ఎంపీటీసీ సభ్యులు పెంచలరెడ్డి, రామచంద్రయ్య, సర్పంచ్‌లు జయమ్మ, మోహన్, జగదీష్ పాల్గొన్నారు.




రాపూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనం

పండుగలా పింఛన్ల పంపిణీ

కలువాయి: ప్రభుత్వం పెంచిన పింఛన్లను పండుగ వాతావరణంలో పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నియజకవర్గంలోని ప్రతి మండలంలో పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా 1,368 మందికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందన్నారు. కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు. మండలంలో కొత్తగా ఎంపికైన నలుగురు ఆశ వర్కర్లకు నియామక పత్రాలు అందజేశారు. పొదుపు మహిళలకు మునగ మొక్కలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడు పెంచల నరసారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సర్పంచ్ డి.పెంచలమ్మ, ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ సోమ్లానాయక్ పాల్గొన్నారు.


సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరిస్తాం




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాతమ్మ

దొరవారిసత్రం: సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుల నుంచి వచ్చే ప్రతి సమస్యపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించడం లేదని సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యానవన అధికారులు అందుబాటులో లేరని అక్కరపాక సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాఖల వారీగా ఆయా శాఖల అధికారులు జరిగిన అభివృద్ధిపై మాట్లాడారు. వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి, ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి, ఏఓ కవిత, ఎంఈఓ మస్తానయ్య, ఏఈలు మనోజ్, వెంకటేశ్వర్లు, కస్తూరయ్య, ఫిరోజ్‌బాషా, మోహన్ రావు, జగదీష్, ఏపీఓ విజయ్‌భాస్కర్, ఏపీఎం పద్మావతి, సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణమ్మ, మునికుమారి పాల్గొన్నారు.


ఏఎంసీ డైరెక్టర్లుగా నలుగురు ఎంపిక




శోభారాణి




ప్రవీణ



దీప్తి



కృష్ణయ్య



సుబ్బరాయులు

ఓజిలి: నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లుగా ఓజిలి మండలం నుంచి నలుగురు ఎంపికయ్యారు. కుందాం, చిలమానుచేను, పెదపరియ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు పాకనాటి ప్రవీణ, గజ్జల సుబ్బరాయులు, బట్టికాయల కృష్ణయ్య, రావిపాడు పంచాయతీ లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తప్పిట దీప్తిలను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎంపిక చేశారు. అలాగే కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణిని ఏఎంసీ ఎక్స్‌అఫిషియో సభ్యురాలుగా ఎంపిక చేశారు. త్వరలో నాయుడుపేటలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుంటమడుగు రవీంద్రరాజు తెలిపారు. తమకు ప్రాధాన్యం కల్పించి ఏఎంసీ డైరెక్టర్లుగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పందులు సంచరిస్తే కఠిన చర్యలు

సైదాపురం: సైదాపురంలో పందులు సంచరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి శశింద్రాణి హెచ్చరించారు. సైదాపురంలో బుధవారం పంచాయతీ ఆధ్వర్యంలో పందులను పట్టుకుని తరలించే కార్యక్రమాన్ని సిబ్బంది చేపట్టారు.